క్లుప్తంగా

పైపులు వేశారు.. కనెక్షన్ మరిచారు



వృథాగా మిషన్ భగీరథ పైపులు

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లో ఇంటి గడప వరకు పైప్‌లైన్ వేసి కనెక్షన్ మరిచిపోయారు. దీంతో ఖాంజాపూర్ గ్రామంలో పైపులు వృథాగా పడున్నాయి. ఒకవేల నల్లా కనెక్షన్ ఇచ్చినా.. ఇంటి వరకు ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వృథాగా ఉన్న పైపులకు నల్లా కనెక్షన్ ఇచ్చి, తాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

వెనక్కి వెళ్లిన నిధులు..

వెక్కిరిస్తున్న జీపీ భవనం



అసంపూర్తిగా పంచాయతీ భవనం

తాండూరు రూరల్: మండల పరిధిలోని చెన్గేస్పూర్ గ్రామంలో పంచాయతీ భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. కొన్నేళ్ల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ కింద భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సదరు నిర్మాణదారుడు పనులు మధ్యలో నిలిపివేశారు. నిధులు వెనక్కి వెళ్లడంతో పనులు ఆగిపోయినట్లు సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ భవనం పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పీహెచ్‌సీ డాక్టర్‌గా సుష్మ



ధారూరు: ధారూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా సుష్మ విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రాజు ఉన్నత విద్యకై వెళ్లగా.. ఆయన స్థానంలో సుష్మను నియమించారు. ప్రస్తుతం ఆమెతో పాటు కంటి వెలుగు డాక్టర్‌గా అంబికాను నియమించారు. ఈమే జూన్ 8 వరకు మండలంలో జరిగే కంటి వెలుగు వైద్య శిబిరాలకు స్థానిక డాక్టర్‌తో కలిసి పనిచేస్తారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న గౌస్‌పాష

దోమ: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని పరిగి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌టీపీ ఇన్‌చార్జి గౌస్‌పాష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో ఆయన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడలను అలవాటు చేసుకుని, శారీరక దృఢత్వాన్ని పెంపొందాలని సూచించారు. అనంతరం విజేతలకు సర్పంచ్ కృష్ణతో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దోమ ఎస్సీసెల్ అధ్యక్షుడు వెంకటయ్య, బీసీసెల్ అధ్యక్షుడు అశోక్, ఎస్టీసెల్ అధ్యక్షుడు హరిశ్చందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌ను కలిసిన వీఆర్‌ఏ నాయకులు

అనంతగిరి: వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారిని సచివాలయంలో కలిశారు. ముందుగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి సమస్యలను ఆమెకు వివరించారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర ప్రతినిధులు సత్యనారాయణ, సరోజ, రాజయ్య, విజయ్, లక్ష్మీనారాయణ, దయాసాగర్, నర్సింహరావు, మల్లయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి: కంటివెలుగును విజయవంతం చేద్దామని ఎంపీడీఓ సత్తయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో కంటివెలుగుపై సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామంలోని ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కంటి వెలుగును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అర్చన, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మధుకర్‌రెడ్డి, ఏఎన్‌ఎం శంకరమ్మ, సూపర్‌వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.



యాలాల: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్



కొడంగల్: కన్సోలేషన్ బహుమతి అందుకున్న ముగ్గు

ముత్యాల ముగ్గులు

'సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలతో పండుగ ముందే జరుపుకున్నట్లుగా అనిపించింది. భోగి, కనుమ, సంక్రాంతి పండుగలకు సంబంధించి ఔన్నత్యాన్ని చాటి చెబుతూ ముత్యాల్లాంటి ముగ్గులు వేయడం అభినందనీయం' అని నిర్వాహకులు అన్నారు. శుక్రవారం నిర్వహించిన రంగవల్లుల పోటీలో మహిళలు, యువతులు పోటాపోటీగా ముగ్గులు వేసి.. చూపరులను మంత్రముగ్దులను చేశారు. ఈ సందర్భంగా ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



కొడంగల్: ప్రథమ బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు



కొడంగల్: మూడో బహుమతి అందుకున్న ముగ్గు

కలిసికట్టుగా అభివృద్ధి చేయండి

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: జీపీల అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మధుసూదన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమీక్షలో ఎంపీపీ, అధికారులు మాట్లాడుతూ.. సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులకు జీపీలకు వచ్చే నిధులు, సమస్యలు.. వాటి ప్రాధాన్యతను బట్టి పరిష్కారాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా పంచాయతీలకు మంజూరయ్యే నిధులను వినియోగించడంతో పాటు చేపట్టే అభివృద్ధి పనుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. లేని పక్షంలో నిధులు వృథా అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శరత్ చంద్రబాబు, తహసీల్దార్ రాములు, ఎంపీఓ నర్సింహులు, అయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ మహోత్సవం



వేంకటేశ్వర ఆలయంలో కొలువుదీరిన గోదాదేవి

మొయినాబాద్‌రూరల్: కనకమామిడి వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం గోదాదేవి, రంగనాథ స్వామిల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, నిర్వాహకులు బుచ్చిరెడ్డి తెలిపారు. కల్యాణం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ మహోత్సవాన్ని వేదపండితులు, ఆలయ పూజారులు నిర్వహిస్తారని చెప్పారు. విచ్చేసిన భక్తులకు గోదాదేవి, రంగనాథ స్వామి దర్శనంతో పాటు శ్రీనివాసుడి దర్శనం అనంతరం, తీర్థప్రసాదాలు, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేద్దాం

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్



చేవెళ్ల: సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్

చేవెళ్ల: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యారోగ్య అధికారులకు, సిబ్బందికి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్ సూచించారు. మండలకేంద్రంలోని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో శుక్రవారం డివిజన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కంటి వెలుగు మెడికల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, అప్తమాలిక్ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడారు. ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి వైద్యసిబ్బంది సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, గ్రామంలోని నాయకులు, తదితరులందరినీ ఆహ్వానించాలని చెప్పారు. సమావేవంలో సీహెచ్‌ఓ గోపాల్‌రెడ్డి, హెచ్‌ఈ సుదర్శన్, అప్తాల్మిక్ అధికారి రమేశ్, డివిజన్‌లో అన్ని పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డీఈఓలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంపై వైద్యాధికారి శ్రీనివాస్ తదితరులతో జెడ్పీటీసీ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది గోపాల్, సువర్ణ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చల్లా శ్రీరాంరెడ్డి, రాందేవ్‌యాదవ్, బల్వంత్‌రెడ్డి తదితరులున్నారు.

నేడు ఆలయంలో పడిపూజ

తాండూరు: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు శ్రావణ్‌కుమార్‌గౌడ్ శుక్రవారం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 5.05 గంటలకు మహాపడిపూజ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం 6.45 గంటలకు శబరిమలలో మకరజ్యోతి దర్శనం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి: బీఎస్పీ

పరిగి: బీసీలకు జనాభ ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆనంద్ కోరారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల మహా ఉద్యమంలో ఆయన మాట్లాడారు. దేశంలో సగానికి పైగా బీసీ జనాభ ఉండగా.. కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్ ఉందని, 50శాతానికి పైగా రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో కుల గణన చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్య, మల్లేశ్, పవన్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

దోమ: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కేఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మైసమ్మ దేవాలయంలో గ్రామస్తులు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ట్రస్ట్ చైర్మన్ రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచు అమృత, గ్రామస్తులు దశరత్, భీమయ్య, శ్రీనివాస్, గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతి వేరైనా..



కుక్క పిల్లలకు పాలు ఇస్తున్న వరాహం

బొంరాస్‌పేట: జాతులు వేరైనా.. మమకారం ఒకటేనని వరాహం నిరూపించింది. శునకం పిల్లలకు జాతి బేధం మరిచి పాలిచ్చి పెంచుతోంది. ఈ అరుదైన సంఘటన మండల పరిధిలోని తుంకిమెట్లలో చోటుచేసుకోగా.. స్థానికులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూరు: ఆర్థిక స్తోమత లేక, ఆడబిడ్డల వివాహాలు చేయడానికి చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో శుక్రవారం ఆయన 61 మంది లబ్ధిదారులకు రూ.61 లక్షల 7వేల 76 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కులను అందజేశారు. పేదలకు రూ.లక్ష సమకూర్చుకోవడం అంటే మాటలు కాదని, వివాహానికి వీటితో అన్ని సౌకర్యాలు సమకూర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీడీఓ చంద్రశేకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచు చంద్రమౌళి, ప్రజా ప్రతినిధులు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

ధారూరు: కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతకు ముందున్న పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి వరించడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా కేరెళ్లి గ్రామానికి చెందిన విజయభాస్కర్ రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పట్లోళ్ల రాములు, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మాన్‌సింగ్‌లు ప్రతిపాదించగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తర్వాత ధర్మాపూర్, అవుసుపల్లి, ధారూరు గ్రామాలకు చెందిన బల్వంత్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, అమరేశ్వర్‌రావులను ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శులుగా సాయన్న, రవిందర్, శ్రీనివాస్‌రెడ్డిలను, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కిషోర్‌కుమార్, ఈరేందర్‌రెడ్డి, హన్మయ్య, బోయిని అంజయ్య, సుధాకర్‌లను, కోషాధికారిగా మహ్మద్ బాబాఖాన్, అధికార ప్రతినిధులుగా ముకుంద్‌రెడ్డి, అనంతయ్య, రమేశ్‌కృష్ణ, యాదయ్యలను, సభ్యులుగా మల్లేశ్, అశోక్, వెంకటయ్య, వెంకటయ్య, ప్రతాప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రఘువీరారెడ్డి వెల్లడించారు. అనంతరం నూతన అధ్యక్షున్ని పార్టీ నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు.

అధికారులందరూ పాల్గొనాలి

ఎంపీపీ అరవింద్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పరిగి: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి అధికారి విధిగా పాల్గొనాలని ఎంపీపీ అరవింద్‌రావు చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని రంగాపూర్‌లో కంటి వెలుగుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు కంటి చూపు మందగించిన వారున్నారని, చికిత్స నిమిత్తం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వారికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరు సద్వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తా..



బషీరాబాద్: టోర్నీని ప్రారంభిస్తున్న రినీష్‌రెడ్డి



కుల్కచర్ల: టోర్నీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ యువనేత రితిక్‌రెడ్డి

బషీరాబాద్: గ్రామీణ క్రీడాకారులను అన్నివిధాల పోత్సహిస్తామని బీఆర్‌ఎస్ యువనాయకుడు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి అన్నారు. నియోకవర్గంలో టోర్నమెంట్‌ను నిర్వహించి, ప్రతిభగల క్రీడాకారులు ఉన్నతస్థాయికి చేరేలా ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన చెప్పారు. శుక్రవారం బషీరాబాద్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం రినీష్ మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, ఆటల్లో ప్రతిభ కనబరచాలని, అదే విధంగా స్నేహపూర్వకంగా ఆడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్, బన్సీలాల్, వడ్డే హన్మంతు, రియాజ్, చందర్, సుదర్శన్ రెడ్డి, నర్సింహులు, మల్లప్ప, అనుదీప్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి, సాజిద్, ఆదామ్, సాయి ప్రసాద్, ఇర్ఫాన్, మోసీన్ ఖాన్, నిసార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

కుల్కచర్ల: యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని డీసీసీ అధ్యక్షుడు తనయుడు రితిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో వాలీబాల్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా టోర్నమెంట్ నిర్వహణకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీళ, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పార్టీ మండల అశోక్ కుమార్, నాయకులు జగన్, మాసయ్య, రాములు, బుచ్చయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు న్యాయం చేస్తాం

- పరిశ్రమల రాకతో అభివృద్ధి చెందుతున్న మండలం
- ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి



రైతులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

షాబాద్: పరిశ్రమల ఏర్పాటుతో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరిగూడలో సర్వే నంబర్ 311లో గల ప్రభుత్వ భూమిలో హెచ్‌ఎండీఏ వెంచర్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల రైతుల నుంచి భూ సేకరణ చేపట్టింది. భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు 750 గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించారు. చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే, జెడ్పీటీసీ ఆధ్వర్యంలో మొదటగా 15 మంది రైతులకు పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలతో నియోజవర్గం రూపురేఖలు మారిపోనున్నట్లు చెప్పారు. ఇప్పటికే చందనవెళ్లిలో ఏర్పాటు చేసిన వెల్స్‌పన్ కంపెనీ, అమెజాన్, సీతారాంపూర్‌లో ఏర్పాటవుతున్న విద్యుత్ కార్ల తయారీ కంపెనీతో పాటు షాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హెచ్‌ఎండీఏ వెంచర్‌తో ఈ ప్రాంతం ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి, చేవెళ్ల ఆర్డీఓ వేణుమాదవ్‌రావు, షాబాద్ తహసీల్దార్ సైదులుగౌడ్, ఆర్‌ఐ నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు తమ్మలి సుబ్రమణ్యేశ్వరి, కేతన, దర్శన్, నాయకులు రమేష్‌యాదవ్, రవీందర్, నర్సింహులు, అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

అసమర్థ పాలనకు నిదర్శనం



అనంతగిరి: రేషన్ షాపును పరిశీలిస్తున్న కౌన్సిలర్



కుల్కచర్ల: రేషన్ దుకాణం వద్ద నిరసన తెలుపుతున్న సర్పంచ్ తదితరులు

అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం పండుగ సమయంలో కూడా కేంద్రం ఇచ్చే 5కిలోల బియ్యం మాత్రమే ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను ఇవ్వకపోడం ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని బీజేపీ కౌన్సిలర్ శ్రీదేవి మండిపడ్డారు. ఈ మేరకు ఆమె 24వ వార్డులోని రేషన్ దుకాణాన్ని సందర్శించారు. అక్కడ ప్రజలకు ఇస్తున్న రేషన్ వివరాలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాధవి, బీజేపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విఫలం

కుల్కచర్ల: గ్రామీణ ప్రాంత నిరుపేదలకు రేషన్ బియ్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని సౌమ్యారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రేషన్ దుకాణాల వద్ద నిరసన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జానకిరాంచౌహాన్, ఉపసర్పంచ్ పాండురంగయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.